క్లుప్తంగా

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి



చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రాజేందర్

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని సుభాష్‌కాలనీలో బీజేపీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. చంద్రబోస్ విగ్రహానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు తాండ్ర హరీశ్, గుంపుల రాజేశ్, బరిగెల రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా నల్లవాగు వంతెన



వంతెనపై ఏర్పడిన గుంతలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాళేశ్వరం-మద్దులపల్లి ప్రధాన రహదారిపై నల్ల వాగు వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనపై గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలుస్తుంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దాడి చేయడం సరికాదు



మాట్లాడుతున్న రవి పటేల్

చిట్యాల: మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పంచిక మహేశ్‌యాదవ్‌పై అదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు దాడి చేయడం సరికాదని తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్‌చార్జ్ రవి పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15న ఆదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మహేశ్ కుటుంబ సభ్యులపై దాడి చేశారని తెలిపారు. గుడికి సంబంధించిన విషయంలో పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకోవాలే తప్ప ఇలా దాడులు చేయడం సరికాదని అన్నారు. శ్రీనివాస్, ప్రణీత్, వెంకటేష్, సమ్మిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన ఇంట్లో ఉండొద్దు

ఏటూరునాగారం: శిథిలమైన ఇంట్లో ఉండొద్దని ఎంపీడీఓ శ్రీనివాస్ ప్రజలను కోరారు. సోమవారం స్థానిక 3వ వార్డులో శిథిలమైన ఇంటి వద్దకు చేరుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలు కురుస్తుండడంతో మట్టి గోడల ఇళ్లు కుంగిపోయి ఉండడంతో తోకల లక్ష్మి ఇంటికి వెళ్లి ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉందని, బయటకు వచ్చి ఉండాలని సూచించారు. అయితే మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని, మాకు ఇచ్చే వరకు ఇక్కడే ఉంటామని ఆమె తెలుపడంతో అక్కడి నుంచి అధికారులు వెనుదిరిగారు. పంచాయతీ కార్యదర్శి రమాదేవి, చక్రవర్తి తదితరులు ఉన్నారు.

నిరుపయోగంగా పునరావాస కాలనీ

నిర్మాణాలు చేపట్టని నిర్వాసితులు

- రూ.4.52 కోట్లతో కాలనీ నిర్మాణం
- పెరుగుతున్న పిచ్చి మొక్కలు
- ధ్వంసమవుతున్న రోడ్లు, భవనాలు



సీసీ రోడ్లకు ఇరువైపులా పెరిగిన తుమ్మ చెట్లు

మల్హర్: తాడిచర్ల బ్లాక్-1 ఓపెన్‌కాస్ట్ ఏర్పాటులో భాగంగా నిర్వాసితుల కోసం ఏర్పాటుచేసిన పునరావాస కాలనీ నిరుపయోగంగా మారింది. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు కింద మండలంలోని తాడిచర్ల ఎస్సీ కాలనీ, కాపురం గ్రామంలోని ఇళ్లను జెన్‌కో అధికారులు సేకరించారు. బాధితులకు పరిహారం ఇవ్వడంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించి పునరావాస కాలనీ ఏర్పాటు చేశారు. కాలనీలో అన్ని ఏర్పాట్లు చేసినా నిర్వాసితుల్లో ఏ ఒక్కరూ ఇంటి నిర్మాణానికి ముందుకు రాలేదు. దీంతో కంపచెట్లు పెరిగి, అందులో నిర్వాసితుల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాల్, ఇతర భవనాలు శిథిలావస్థకు చేరడంతో పాటు సీసీ రోడ్లు ధ్వంసమవుతున్నాయి.

134 మందికే నివాస స్థలాలు..

తాడిచర్ల బ్లాక్-1లో మొత్తం 271 మంది లబ్ధిదారులుగా గుర్తించారు. ఇందులో తాడిచర్ల ఎస్సీ కాలనీలో 69 మంది, కాపురంలో 202 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇప్పటి వరకు తాడిచర్ల ఎస్సీ కాలనీ వాసులకు 69 మందికి, కాపురంలోని 65 మందికి మొత్తం 134 మందికి మాత్రమే రెండు విడతలుగా ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇంకా కాపురం గ్రామంలోని 137 మందికి ఇళ్ల స్థలాలను కేటాయించాల్సి ఉండగా పెండింగ్‌లోనే ఉన్నాయి.

శిథిలమవుతున్న భవనాలు

ప్రస్తుతం పునరావాస కాలనీలో దట్టమైన కంపచెట్లతో నిండి దర్శనమిస్తోంది. ఈ కాలనీలో ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్, పాఠశాల భవనం, వాటర్ ట్యాంకులు వినియోగంలో లేకపోవడంతో శిథిలావస్థకు చేరి ధ్వంసమవుతున్నాయి. దట్టమైన కంపచెట్లు పెరగడంతో అసాంఘిక కార్యకాలపాలకు నిలయంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పునరావాస కాలనీని ఏ రూపకంగానైనా వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

రూ.4.52 కోట్లతో నిర్మాణాలు

నిర్వాసితుల కోసం మండలంలోని తాడిచర్ల శివారులో రైతుల వద్ద నుంచి ప్రైవేట్ భూమి సేకరించి ఇళ్ల కోసం ప్లాట్లను చేసి నిర్వాసితులకు కేటాయించారు.



కాలనీలో నిర్మించిన పాఠశాల భవనం

ఈ కాలనీలో రూ.1.50 కోట్లతో సీసీరోడ్డు, రూ. 80 లక్షలతో డ్రెయినేజీలు, రూ.63 లక్షలతో పార్కు స్థలానికి ప్రహరీ, రూ. 29 లక్షలతో ప్రాథమిక పాఠశాల భవనం రూ.15 లక్షలతో అంగన్‌వాడీ భవనం, రూ.44 లక్షలతో కరెంట్, రూ. 21లక్షలతో కమ్యూనిటీ హాల్, రూ.50 లక్షలతో వాటర్ ట్యాంకులు తదితర నిర్మాణాలను చేపట్టారు. అయితే ఇంటి ప్లాట్ల పత్రాలు మాత్రమే తీసుకున్న నిర్వాసితులు ఇప్పటికి ఏ ఒక్కరూ పునరావస కాలనీలో నిర్మాణాలు చేపట్టలేదు.

వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రాకేశ్

- డాక్టర్ రాకేశ్

చిట్యాల: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చిట్యాల మెడికల్ ఆఫీసర్ రాకేశ్ అన్నారు. మండలంలోని కైలాపూర్ గ్రామ శివారులోని శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు, తల్లులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంటి చుట్టూ దోమలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్ రజిత తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: పిడిసిల్లలో..

ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు

మొగుళ్లపల్లి: మండలంలోని పిడిసిల్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ స్వప్న ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాలు వచ్చినట్టయితే వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. పిడిసిల్లలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, హెల్త్ అసిస్టెంట్స్ భిక్షపతి, సునీత, సులోచన పాల్గొన్నారు.

ఎమ్మార్సీలో టీఎల్‌ఎం మేళా

కాళేశ్వరం: మహదేవపూర్ మండలంలోని ఎమ్మార్సీలో మండల స్థాయి టీఎల్‌ఎం మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొని టీఎల్‌ఎంను ప్రదర్శించారు. ఈ మేళాకు మహదేవపూర్ బాలుర, బాలికల పాఠశాలల హెచ్‌ఎంలు రాజిరెడ్డి, సరిత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రకాశ్‌బాబు, కాళేశ్వరం, సూరారం స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు రాజేందర్, పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టీఎల్‌ఎంను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

వ్యాధుల నియంత్రణకు వైద్యశిబిరాలు

- ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ తిరుమల

కాటారం: పశువుల్లో సీజనల్‌గా సక్రమించే వ్యాధులను నియంత్రించడం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్య శాఖ ద్వారా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య తెలిపారు. కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని పశువైద్యాధికారులతో చైర్‌పర్సన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పశు సంపద వివరాలు, వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. పశువైద్యశాఖ ద్వారా రైతుల పశువులకు అందుతున్న సేవలు, తదితర అంశాలపై చైర్‌పర్సన్ ఆరా తీశారు. త్వరలో ఏఎంసీ తరుపున గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. పశుపోషకులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో పశువైద్యాధికారులు రాజబాబు, ధీరజ్, భరత్ పాల్గొన్నారు.

ఏఎంసీ సందర్శన

మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. మార్కెట్ గల సౌకర్యాలు, గోదాంలు, రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్, డైరెక్టర్లు, కార్యదర్శి షరీఫ్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, డైరెక్టర్లు తిరుపతిరావు, రమేశ్, సడవలి, సిబ్బంది ఉన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



నిందితుడి అరెస్టు చూపిస్తున్న పోలీసులు

రేగొండ: కొన్ని రోజులుగా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనాలు, కాపర్ వైరు చోరీకి పాల్పడుతున్న దొంగను పోలీసులు పట్టుకున్నారు. సీఐ కరుణాకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన చర్లపల్లి శివ గణపురం మండలంలోని కర్కపల్లిలో నివాసం ఉంటున్నాడు. శివ అతడి బావమరిది లింగబాబుతో కలిసి కొంతకాలంగా రేగొండ, నెల్లికుదురు, లింగాల, దమ్మన్నపేటతో పాటు పలు మండలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి కాపర్‌వైర్, బావి వద్ద మోటార్లు, బైక్‌లను దొంగిలించారు. కాగా సోమవారం భాగిర్థిపేట క్రాస్ వద్ద చేపట్టిన వాహనాల తనిఖీలో దొంగిలించిన బైక్‌తో నిందితుడు పట్టుబడ్డాడు. పోలీసులు నిందితుడి నుంచి రెండు బైక్‌లు, రూ.75 వేల నగదు, 5 కిలోల కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. బైక్‌లు, కాపర్‌వైర్, మోటార్లు చోరీ చేస్తున్న నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న రేగొండ ఎస్సై సందీప్‌కుమార్, సిబ్బంది ప్రవీణ్, శ్రీధర్, కుమారస్వామిని సీఐ అభినందించారు.

కేజ్‌వీల్స్‌తో రహదారులు ధ్వంసం



కేజ్‌వీల్స్‌తో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్

రేగొండ: మండలంలోని పలు గ్రామాల్లో ట్రాక్టర్ కేజ్‌వీల్స్‌తో రోడ్లపై వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. బీటీ రోడ్ల నిర్మాణంలో నాసిరకం పనులతో కొద్ది రోజులకే శిథిలమవుతుండడంతో దీనికి తోడు వాటిపైనే ట్రాక్టర్ కేజ్‌వీల్స్ వెళ్తుండడంతో రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. పోలీసులు, పంచాయతీ రాజ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రోడ్లు గుంతలమయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కేజ్‌వీల్స్‌తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పోరాటయోధుడు సర్వాయి పాపన్న

పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని పలువురు నాయకులు అన్నారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించారు. పాపన్న విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బహుజనుల అభివృద్ధి కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయలను కొనసాగించాలని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చిట్యాల: సర్వాయి పాపన్న జయంతిలో పాల్గొన్న నాయకులు



భూపాలపల్లి రూరల్: పాపన్న జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి రూరల్: జయంతి వేడుకల్లో గౌడసంఘం నాయకులు



చిట్యాల: గోపాలపూర్‌లో..



మల్హర్: సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



రేగొండ: సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న గౌడ కులస్తులు



టేకుమట్లలో..

‘జయంతి వేడుకలపై అధికారుల నిర్లక్ష్యం’

- గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్

భూపాలపల్లి రూరల్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలపై స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ జిల్లా అధికారులు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తూతూ మంత్రంగా కొనసాగించి చేతులు దులుపుకున్నారని వాపోయారు. వేడుకలకు బహుజన సంఘాల నేతలను ఆహ్వానించి ప్రత్యేకంగా నిర్వహించి పాపన్న చేసిన సేవలను కొనియాడాల్సి ఉండగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి, పాపన్న గౌడ్ ను అవమాన పరిచేలా వ్యవహరించారన్నారు. దీనికి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలతో పాటు వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

- ములుగు సీఐ సురేశ్



ములుగు రూరల్: శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

ములుగు రూరల్ : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఆధ్యాత్మిక వేత్త సామాజికవేత్త, జిల్లా కన్వీనర్ బండారు రఘు, ములుగు సీఐ సురేశ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా బాలగోకులం కార్యక్రమాన్ని 800 మంది చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలా ప్రజలు కలిసిమెలసి ఉండాలని అన్నారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించిన గండ్రకోట కుమార్‌ను అభినందించారు. బాలగోకులంలో పాల్గొన్న ఆయా పాఠశాలల యాజమాన్యాలను సీఐ శాలువాతో సన్మానించి వ్యాసమహర్షి పటం, భగవద్గీత పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు చంద్రారెడ్డి, గౌతమ్, శ్రీకాంత్, ధనుంజయ, పాఠశాల ప్రిన్సిపాల్లు రాజు, జాయిద్, రాజేందర్‌రెడ్డి, సతీష్, సంతోష్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

వెంకటాపురం(ఎం) : స్థానిక రామాలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జోహార్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ జాహీద్ తెలిపారు. పిల్లలు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణతో అలరించారని, ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నన్నారు. రామాలయంతో పాటు గ్రంథాలయానికి భగవద్గీతను బహూకరించినట్లు వెల్లడించారు. ఆలయ చైర్మన్ నరెడ్ల భాస్కర్, డైరెక్టర్ చింతిరెడ్డి రమణారెడ్డి, ఎస్‌ఎస్‌యూఐ నాయకులు మామిడిశెట్టి కోటి, భూస గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బురదమయంగా రోడ్డు

ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

- పట్టించుకోని అధికారులు



బురదమయంగా మారిన రోడ్డు

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామం నుంచి తిర్మలాపూర్ క్రాస్ రోడ్డు వరకు తారు రోడ్డు అధ్వానంగా ఉంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పది నెలల క్రితం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తారురోడ్డు నిర్మాణానికి రూ.1కోటి 25 లక్షలతో శంకుస్థాపన చేశారు. కాని సంబంధిత కాంట్రాక్టర్ ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తిర్మలాపూర్ నుంచి జూకల్ వెళ్లే రహదారి పూర్తిగా బురుదమయమైంది. ద్విచక్ర వాహనదారులు, ఆర్టీసీ బస్సులు ఈ రోడ్డు వెంట వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గుంతల రోడ్డు నుంచి వెళ్తుంటే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలి



జూకల్ నుంచి తిర్మలాపూర్ గ్రామశివారు వరకు తారు రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షం పడితే రోడ్డు మొత్తం బురదమయమవుతుంది. రోడ్డు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

– ఆనందరెడ్డి, మాజీ ఉపసర్పంచ్, జూకల్

ఒర్రెలో పడి గేదె మృతి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల అడవిలోని ఒర్రెలో పడి మానెం సాగర్ అనే రైతుకు చెందిన గేదె ప్రమాదశాత్తుపడి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. సాగర్‌కు చెందిన గేదె రెండు రోజుల కిందట మేతకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో అడవిలో ఆచూకీ కోసం గాలించగా.. పలుగుల సమీపంలోని ఒర్రెలోని నీటిలో పడి మృతి చెంది ఉంది. సోమవారం కార్యదర్శి సమ్మయ్య, వెటర్నరి అసిస్టెంట్ పంచనామా చేశారు.



మృతి చెందిన గేదె